నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12 PAGES


# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- కరకగూడెం మండల ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

12



కరకగూడెంలో ఓటర్లకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న విప్ రేగా

- షాదీముబారక్ ద్వారా 2.77 లక్షల మందికి రూ.2,300 కోట్ల సాయం
- తెలంగాణ వచ్చాక మైనార్టీల అభివృద్ధికి రూ.10,600 కోట్ల వ్యయం
- ఉమ్మడి జిల్లాలోని పది చోట్లా మైనార్టీలు బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఆర్ఎస్ఎస్ భావజాలమున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి
- ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది..
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ
- ఖమ్మంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ గెలుపును కాంక్షిస్తూ ఎంపీ నామాతో కలిసి నగరంలో రోడ్ షో



మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

# కేసీఆర్‌తోనే ముస్లింలకు మేలు



మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ, పక్కన మంత్రిపువ్వాడ, ఎంపీ నామ

'మైనార్టీలను అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మైనార్టీ ప్రజలు అండగా నిలవాలి. ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి. తెలంగాణ సిద్ధించిన తర్వాత మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10,600 కోట్లు వెచ్చించింది. ఇందులో షాదీ ముబారక్ ద్వారా 2.77 లక్షల మందికి రూ.2,300 కోట్ల సాయాన్ని అందించింది. కేసీఆర్ ప్రభుత్వంలోనే మైనార్టీలకు అనేక ప్రయోజనాలు చేకూరాయి' అని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ నగరంలో ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. తొలుత బీఆర్ఎస్ జిల్లా కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. – ఖమ్మం, నవంబర్ 16

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే..

బయ్యారం ప్రచారంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ

2



10, 12వ పేజీలో..

- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా..
- నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా
- దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలపై దృష్టి సారిస్తా
- జడ్పీ చైర్మన్‌గా అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశా
- 'నమస్తే'తో మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

# ప్రజలు ఆశీర్వదిస్తే 'మధిర' రూపురేఖలు మారుస్తా

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW



'మధిర నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. నిత్యం అందుబాటులో ఉండే నాయకుడే కావాలంటున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలైనా ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు జడ్పీ చైర్మన్ పదవిని అందించారు. ఆ హోదాలోనే నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే ఎంతో అధ్యయనం చేశాను. సమస్యలపై అధ్యయనం చేసే అలవాటు నాకు విద్యార్థి దశ నుంచే ఉన్నది. ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా గెలిచి మధిర నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఆయన 'నమస్తే'తో కాసేపు ముచ్చటించారు. నియోజకవర్గ అభివృద్ధిపై తన విజన్‌ను పంచుకున్నారు.

- ఖమ్మం, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 02లో..

## బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

- ఏజెన్సీ అభివృద్ధి సీఎం కేసీఆర్ హయాంలోనే..
- జలగం ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా

వివరాలు 12లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వనమా



## అభివృద్ధిని చూసి ఆదరించండి..

- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఏజెన్సీ పల్లెలకు సీసీ రోడ్లు వచ్చాయి..
- బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు

12